

19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 05 మార్చి 2025

పేజీలు : 8

### ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం

## లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం చేసుకోవాలి

◆ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గ్రౌండింగ్ స్థలాల పరిశీలనలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (04) :** ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం లబ్ధిదారులు ఇల్లు నిర్మణం చేసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మం డలంలోని ఎర్రపూర్,ఎర్రపూర్ తండాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదా రుల యొక్క స్థలాలను సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన నమూనా ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం ప్రక్రియ ను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన వారికి మొదటి దశలో బేస్మెంట్ లేవల్ లో 1 లక్ష రూపాయలు గోడల నిర్మాణం దశలో 1 లక్ష రూపాయలు, స్లాబ్ దశలో 2 లక్షల రూపాయలు, మిగతావి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుని కలర్ వేసిన తరువాత 1 లక్ష రూపాయలు ప్రభుత్వం నుండి కేటాయించబడుతుందని అన్నారు.గృహ నిర్మాణ మేస్త్రీలు కార్మికులు సకాలంలో ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు సహకారం అందించాలని తెలిపారు. గృహ నిర్మాణ ఇందిరమ్మ యాప్ లో పొందుపరిచే విషయంలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిపిఓ మధన్ మోహన్, హౌసింగ్ డి ఈ ప్రసాద్, తహశీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ సాంబరి చంద్రశేఖర్ ,సంబంధిత శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

### పరీక్షలు వ్రాసే విద్యార్థులు

## అప్రమత్తంగా వ్యవహరించాలి

◆ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, మార్చి, 04 :** ఇంటర్మీడియట్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థి విద్యార్థినులకు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు.

**పరీక్షల్లో విజయం సాధించడం ఎలా**

పరీక్షకు ఒక రోజు ముందు చదివే దానిని ప్రిపరేషన్ అనరని, మొదటి రోజు నుండి ప్రిపేర్ అయ్యేదే నిజమైన ప్రిపరేషన్ అంటే పరీక్ష ప్రిపరేషన్ ఎప్పటికప్పుడు తరగతిలో పాఠం వినడం, అదేరోజు చదవడం తిరిగి, పరీక్షలకు ముందు చదవడం దీనిపై పూర్తిస్థాయి ప్రిపరేషన్ అంటా రని మెట్ పల్లి ఇన్స్పెక్టర్ అనుముల నిరంజన్ రెడ్డి అన్నారు.కానీ ఎంత మంది ఇలా చేస్తున్నారు అనేది ఎవరికి వారు ప్రశ్నించుకోవలసిన విషయం అని

**ప్లానింగ్ ఇలా చేసుకోవాలని,**

పరీక్షలకు ఎంత సమయం ఉందో చూసుకొని ప్రణాళిక వేసుకోవడం,రెండవది ఎన్ని సబ్జెక్టులు చదవాల్సి ఉన్నాయి,మూడవది ఒక్కొక్క సబ్జెక్టులో ఎన్ని చాప్టర్లు ఉన్నాయి, నాల్గవది ఎన్ని రోజుల్లో ఏ ఏ సబ్జెక్టులు చదవగలరు అని చదవాల్సిన స్థలాన్ని ఎంచుకోవడం సబ్జెక్టుల వారిగా నోట్స్ చేసి పెట్టుకోవడం చదివేటప్పుడు అవసరమైతే తమ స్నేహితుడి సహాయం తీసుకోవడం పరీక్షకు కావలసిన ప్యాడ్ పెన్సిల్ పెన్నులు ముందే ఏర్పాటు చేసుకోవడం, వీటన్నిటికన్నా ముందు మానసికంగా పరీక్షాలకు తమ మనసుని సిద్ధం చేసుకోవడం విషయాన్ని అర్థం చేసుకొని చదవాలని,భట్టి కొట్టకుండా చదివేటప్పుడు ముఖ్యమైన విషయాలు మైండ్ మ్యాప్ టెక్నిక్ ఉపయోగించు కొని గుర్తుంచుకోవాలని నిరంజన్ రెడ్డి అన్నారు.మొదటిది మ్యాథమెటిక్స్ లో సూత్రాలు విలువలు, సైన్స్‌లో శాస్త్రీయ నామాలు, రసాయన చర్యలు, నాలుగవది సోషల్ లో సంవత్సరాలు పేర్లు స్థలాలు, తెలుగులో అర్థాలు సందులు సమాసాలు, వ్యాకరణాలు, హిందీలో కఠినమైన పదాలు, ఇంగ్లీషు లో కఠిన పదాలు వాటి అర్థాలు వీటితోపాటు తాము ఎన్ని మార్కులు తెచ్చుకోవా లనుకుంటున్నరో,ఒక చార్ట్

2లో

## గల్ఫ్ అమరుల సభకు ప్రభుత్వం సన్నాహాలు

◆గల్ఫ్ మృతుల కుటుంబాలతో సహపంక్తి భోజనం చేయనున్న సీఎం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 4 :** గల్ఫ్ దేశాలలో మరణించిన కార్మికుల కుటుంబాలతో హైదరాబాద్, ప్రజాభవన్ లో త్వరలో గల్ఫ్ అమరుల సంస్మరణ సభ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులతో సీఎం ఏ. రేవంత్ రెడ్డి సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొని వారికి భరోసా ఇవ్వనున్నారని ఆయన తెలిపారు.చనిపోయిన వారిని స్మరించండి.. బ్రతికున్న వారి కోసం పోరాడండి.. అనే స్ఫూర్తితో గల్ఫ్ దేశాల్లో ఏ కారణంగా చనిపోయినా.. విధి నిర్వహణలో మరణం (ఆన్ డ్యూటీ డెత్) గా పరిగణించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఆర్థిక సహాయం అందజేస్తున్నదని, ఇది దేశ చరిత్రలోనే ప్రథమం అని అనిల్ ఈరవత్రి తెలిపారు. భారత దేశ సరిహద్దులు దాటి ఎడారి దేశాలలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికులు సైనికుల లాంటి వారని, విదేశీ మారక ద్రవ్యం పంపిస్తూ ఆర్థిక జవాన్లుగా సేవలందించిన వారిని గల్ఫ్ అమరులు గా స్మరించుకొని వారిని గౌరవించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఈ 'గల్ఫ్ భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అనిల్ ఈరవత్రి తెలిపారు. తన విజ్ఞప్తి మేరకు స్పందించిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి 94 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలకు

2లో

### లక్ష్మీ నృసింహా స్వామి

## బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

◆మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 04 :** తిమ్మాపూర్ మండలం నల్లగొండ శ్రీ సీతారామ లక్ష్మీ నృసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన నల్లగొండ దేవస్థానాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఆలయ పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు వీలుగా చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల కొంగుబంగారమైన శ్రీ సీతారామ లక్ష్మీ నృసింహస్వామి వారి జాతరకు కరీంనగర్ జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాలను నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వస్తుంటారని, ఇక్కడికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ముఖ్యంగా రథోత్సవం, బండ్లు తిరిగే రోజు

2లో

## వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 04 :** ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి నిర్మల దంపతుల ద్వితీయ కుమారుడు మహేష్ రెడ్డి మాన్విక రెడ్డి నూతన వధూవరులను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆశీర్వదించారు.నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో చిలుక గోరింకల కలిసి జీవించాలని నూతన వధూవరులకు ఆది శ్రీనివాస్ ఆశీర్వచనాలు అందజేశారు, అక్కడ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్, ఎ ఏం సి చైర్మన్ షేక్ సాబీరా బేగం గౌస్ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దేవరాజు దొమ్మటి నరసయ్య , రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు గూడ విజయ రెడ్డి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.

## తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుడు ఖాయం

**-బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 4 :** తెలంగాణలో రానున్న రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని పెద్దపల్లి జిల్లా మాజీ బిజెపి అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్కా కొమురయ్య గెలుపొందడంతో మండల బిజెపి అధ్యక్షుడు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో నాయకులు బాన సంచ పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ని స్థానాలు గెలిచామని రానున్న అసెంబ్లీ ఎన్నికల వరకు తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల సునీల్ రెడ్డి ,కొయ్యడ సతీష్, మచ్చగిరి రాము, మట్ట శంకర్, జంగాపల్లి అజయ్, మల్లారపు అరుణ్, బర్ల సది, పొంతకాని విశ్వతేజ, దండే రమేష్, మోరే ప్రశాంత్, వంశీ, శేఖర్, ఆసం శ్రీనివాస్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ అమరుల సభకు ప్రభుత్వం సన్నాహాలు

**మొదటి పేజీ తరువాయి...**రూ.5 లక్షల చొప్పున రూ.4 కోట్ల 70 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా సొమ్ము వారి ఖాతాలకు ఈనెల ఒకటిన జమ చేయించారని అనిల్ తెలిపారు. గల్ఫ్ కార్మికులు ఆయురారోగ్యాలతో, క్షేమంగా మాతృభూమికి తిరిగి రావాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆశిస్తున్నది. కానీ... దురదృష్ట వశాత్తు గల్ఫ్ దేశాలలో అకాల మరణం చెందిన మన తెలంగాణ ప్రవాసీ కార్మికుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వం సంకల్పించిందని అనిల్ ఈరవత్రి తెలిపారు.

# పరీక్షలు వ్రాసే విద్యార్థులు అప్రమత్తంగా వ్యవహరించాలి

**మొదటి పేజీ తరువాయి...**పై పెద్దగా రాసుకొని ఎదురుగా గోడపై అతికించుకొని రోజు చూస్తూ ఉండలని ప్రతిరోజు రాత్రి తాము ఎంత చదివరో,ఎంత విన్నారో,స్వీయ పరిశీలన చేసుకోవాలని,ఏ ప్రశ్నకు ఎంత సమయం పడుతుందో ఒకటి రెండు సార్లు రాసి చూసుకోవాలని, పరీక్ష రాసేముందు చక్కని ప్లానింగ్ తో చక్కగా ప్రిపేర్ అయి పరీక్ష రాయడానికి సిద్ధంగా ఉండాలని,పరీక్ష రాయడం ఎలా పరీక్ష హాలు లోకి వెళ్ళగానే తమ హాల్టికెట్ నెంబర్ చూసుకొని వెళ్లి కూర్చొని ప్రశాంతంగా ఒకసారి గాలి పీల్చుకొని, బదులు ప్రశ్న పత్రం తమ చేతిలోకి రాగానే ఇలా అనుకోని, మనసులో తాము అన్నింటిని చక్కగా ప్రిపేర్ అయ్యారో బాగా రాస్తాను అని తలచుకొని ప్రశ్న పత్రం ఓపెన్ చేసి తర్వాత ఏ ప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలో ప్రిపరేషన్ లో తెలుసుకొని అదే విధంగా రాయడం ప్రారంభం చేసి మొదటి ప్రశ్నకు ఎంత ఇంట్రెస్ట్ తో సమాధానం రాస్తారో,ఆఖరి ప్రశ్నకు కూడా అంతే ఇంట్రెస్ట్ తో సమాధానం రాయాలని ఎందుకంటే ప్రతి ప్రశ్న ప్రత్యేకమే సమాధాన పత్రంతో దేవుళ్ళ పేర్లు రాయడం నన్ను పాస్ చేయండి అని రాయడం లాంటి చేయకూడదని,చివరిగా అన్నింటికీ సమాధానాలు రాసిన హాల్ టికెట్ నంబర్ సరిగ్గా రాశారో లేదో చెక్ చేసుకొని పేపర్ జాగ్రత్తగా థ్రెడ్ వేసి ఇచ్చి బయటకు రావాలని మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనుముల నిరంజన్ రెడ్డి సూచించారు.

### లక్ష్మీ నృసింహ స్వామి

# బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఎలాంటి అపశృతులు దొర్లకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

**వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే**

నల్లగొండ దేవస్థానంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. తిమ్మాపూర్ మండలం రామకష్ణ కాలనీకి చెందిన గొరిటాల సతీష్ వాటర్ ప్లాంట్ ను దేవస్థానానికి బహూకరించారని, భక్తుల దాహార్తిని తీర్చేందుకు వాటర్ ప్లాంట్ అందజేయడం మహత్కార్యమంటూ ధాత సతీష్‌నుఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బందారు లక్ష్మణ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కొత్త తిరుపతిరెడ్డి,గంద్ర శ్రీనివాస్, దేవస్థానం డైరెక్టర్లు గాజుల అంజయ్య,బూత్కూరి శ్రీనివాస్, కందుకూరి లక్ష్మిరాజం, జినుక శ్రీనివాస్, మార్క మొండయ్య, రొడ్డ సాగర్, పూజారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలున్నా అందుకోలేని అభాగిని అలనాటి మేటి నటి

**-మార్చి 5...చిత్తజల్లు కాంచనమాల జయంతి**

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ప్రతిభ ఉండీ, అందం, అభినయం అద్భుతంగా కలిగి, అవకాశాలు గడప తట్టినా, వాటిని వినియోగించు కొలేని తెలుగుసినీనటి చిత్తజల్లు కాంచనమాల. తెలుగు సినీ ప్రపంచంలో తొలి తరం కథానాయికగా, ఆమె పేరుతో, ఫోటోతో తయారు చేసి మార్కెట్ లోకి వదిలిన వస్తువులు క్షణాలలో అమ్ముడు పోయాయంటే ఆమెకు ఆ రోజుల్లో గల క్రేజీ అర్థం అవుతుంది. అంతటి అభిమాన గణం కలిగి, నిర్మాతలు, దర్శకులు ఆమె తమ చిత్రాలలో నటించాలని కోరుకున్నా, విధి వంచితయైన ఆమె జీవితం హృదయ విదారక రం.కాంచనమాల (మార్చి 5, 1917 - జనవరి 24, 1981) తొలితరం నటీమణులలో ఒకరు. ఆంధ్రా ప్యారిస్‌గా పేరుపొందిన తెనాలి పట్టణం ఆమె జన్మస్థలం. ఆ కాలంలో బాగా పేరు తెచ్చుకున్న నటీమణులలో ఆమె ఒకరు.కాంచనమాల మార్చి 5, 1917లో గుంటూరు జిల్లా తెనాలి సమీపంలోని కూచిపూడి (అమృతలూరు)లో జన్మించారు. చిన్నాన్న దగ్గర సంగీతం నేర్చుకున్న కాంచనమాల ఓ చిన్న పాత్ర ద్వారా సినిమాలో ప్రవేశించారు. కాంచనమాల రూప లావణ్యం, విశాల నేత్రాలు, అందమైన ముఖం చూసి సి. పుల్లయ్య ఆమె చేత వై.వి.రావు నిర్మించిన కృష్ణ తులాభారం (1935) లో మిత్రవింద వేషం వేయించారు. రూప లావణ్యవతి అయిన ఆమె ఆ సినిమాలో తన అందంతో అందరి చూపులని తన వైపుకు తిప్పుకున్నారు. ఆ తర్వాత



చిత్రం వీరాభిమన్యు (1936) లోనే ఆమె కథానయిక స్థానం దక్కించు కున్నారు. ఆ తర్వాత వరుసగా విప్ర నారయణ (1937), మాల పిల్ల (1938), వందేమాతరం (1939), మళ్ళీ పెళ్ళి (1939), ఇల్లాలు (1940), మైరావణ (1940), బాల నాగమ్మ (1942) వంటి సినిమాలలో కథా నాయిక పాత్ర పోషించారు. గృహలక్ష్మి (1938) లో మాత్రం వాంప్ పాత్ర పోషించారు. విప్ర నారాయణలో దేవదేవిగా ఆమె అందం, అభినయం అప్పటి ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయేదిగా మారింది. తర్వాత మాలపిల్లలో టైటిల్ రోల్ పోషించి, మాల పిల్ల ఇంత అందంగా ఉంటే ఎవరు పెళ్ళి చేసుకోరు అని ఎందరి చేతో అనిపించు కున్నారు కాంచనమాల. కులాంతర వివాహాల ఉద్యమాలు జరుగుతున్న ఆ కాలంలో ఆ సినిమా రావడం నిజంగా అభినందనీయం. ఆ సినిమా రెండవ భాగంలో ఆమె విద్యావంతురాలిగా కన్పిస్తారు. ఒక సీన్లో ఆమె స్లీవ్ లెస్ జాకెట్ ధరించి చిరునవ్వుతో కాఫీ తాగే స్టిల్ ఎన్నో కాలెండర్ల మీద అచ్చయింది. అలా తొలితరం గ్లామర్ క్వీన్ గా వెలుగొందారు ఆమె. అప్పట్లోనే కాంచన మాల చీరలు, జాకెట్లు, గాజులు బాగా అమ్ముడయ్యేవి..ఆ సమయంలోనే గృహలక్ష్మిలో వాంప్ పాత్ర ధరించిన ఆమె విమర్శకుల మన్ననలు కూడా అందుకుంది. ఆ తర్వాత వచ్చిన వందేమాతరం సినిమాలో ఈమె చిత్తూరు నాగయ్య సరసన నటించారు. అది నాగయ్య రెండవ సినిమా. ఈ చిత్రం ద్వారా నాగయ్య, కాంచనమాల గారు ఇద్దరూ పేరు తెచ్చు కున్నారు. ఆ సమయంలోనే వచ్చిన మళ్ళీపెళ్ళి వితంతు వివాహాన్ని ప్రబోధించిన చిత్రం. ఆ చిత్రంలో ఆమె వితంతువుగా కూడా అందంగా ఉన్నారని అందరూ చెప్పుకునే వారట.ఆమె నటించిన ఇల్లాలు సినిమా విడుదల అయి మునుపటి సినిమాలంత విజయం సాధించలేక పోయినా ఆంధ్రపత్రిక ఫిలిం బ్యాలెట్ లో ఉత్తమ నటిగా ఇల్లాలు చిత్రం ద్వారా కాంచనమాల ఎంపిక అయ్యారు. ఆ సమయంలో విడుదల ఐన మైరావణ కూడా అన్ని తరగతుల ప్రజాదరణను అందుకోలేక పోయింది. ఆ తర్వాత జెమినీ వాసన్ నిర్మాణ సారథ్యంలో బాలనాగమ్మ రూపుదిద్దుకుంది. ఆ సమయంలో వారి చిత్రాలలోనే నటిస్తానని కాంచన మాల అగ్రిమెంట్ వ్రాసి ఇచ్చారు. అదే ఆమె చేసిన పెద్ద తప్పిదం అయింది.ఆ సమయానికే పేరు పొందిన కాంచనమాల చెంతకు ఎన్నో మంచి ప్రాజెక్టులు రాసాగాయి. కానీ అగ్రిమెంట్ వలన ఆమె ఆ చిత్రాలలో నటించడానికి వీలు లేక పోయింది. ఆ సమయంలో వాసన్ కూడా కొత్త ప్రాజెక్టులు ఏమీ నిర్మించక పోవడంతో కాంచనమాల వాసన్ తో అగ్రిమెంట్ రద్దు చేయమని కోరగా ఆయన ససేమిరా అన్నారట. అది ఆమెకు ఊహించని షాక్. ఈ సమయం లోనే బాల నాగమ్మ విడుదల అయి అఖండ విజయం సాధించి, లాభాలను సంపాదించి పెట్టినా, వాసన్ కు ప్రయోజనం చేకూర్చాయి అంటారు. కాంచన మాల నటనకు ఈ సినిమా గీటురాయి అయినా, ఆ సినిమానే హీరోయిన్ గా ఆమెకు ఆఖరి చిత్రం అయినది. ఆంధ్రుల కళ్ళన్నీ తన వైపుకి తిప్పుకున్న ఆమె కళ్లు ఆ షాక్ తో శూన్యం లోనికి చూడటం మొదలు పెట్టాయి. హిందీ చిత్ర సీమలో అవకాశాలు కలిగినా, తెలుగు మీద మమకారంతో తిరస్కరించిన ఆమెకు అలా దురదృష్టం వెంటాడడం అత్యంత విచారకరం. ఆమె బ్రతికి ఉండగానే తెలుగు చలన చిత్ర ప్రపంచం ఓ మహానటిని కోల్పోయింది. ఆ స్థితిలో ఆమె ఉండగానే ఆమె భర్త గాలి వెంకయ్య క్షయ వ్యాధితో మరణించారు. దాంతో ఆమె మరి కోలుకునే ప్రయత్నం కూడా చేయలేదు. కాంచనమాల స్నేహితురాలు , నటి ఐన లక్ష్మీరాజ్యం 1963 లో నర్తనశాల చిత్రం నిర్మించారు. లక్ష్మీరాజ్యం బలవంతంతో ఓ చిన్న పాత్రను పోషించారు కాంచనమాల.1940 లో ఆమె స్వంత ఊరు తెనాలిలో "శాంతి భవనం" అనే భవంతిని ఎంతో ఇష్టంతో నిర్మించుకున్న కాంచనమాల, ఆ ఇంట్లో నివసించిన ప్పుడు ఆ పక్కింటి వారికి కూడా ఆమె ఎవరో తెలియకుండా గడిపారు. తొలితరం నటీమణుల్లో ఒకరైన కృష్ణవేణి తీసిన దాంపత్యం సినిమా సమయంలో కాంచనమాల గారిపై ఉన్న అభిమానం తో ఆమె ఛాయా చిత్రాన్ని సెట్ లో ఉంచారు. మహా కవి శ్రీశ్రీ కూడా అభిమానంతో అందమైన కాంచనమాలపై 2 సార్లు కవితలల్లారు. కాంచన మాల 1981 జనవరి 24 న మద్రాసులో ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# కోరుట్ల రెనె హాస్పిటల్‌లో మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్స



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, మార్చ్,04 :** కోరుట్ల పట్టణంలోని రెనె ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ సెంటర్ లో ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు ప్రొ.డా.బంగారి స్వామి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కోరుట్ల మండలం యూసఫ్ నగర్ కి చెందిన పంజాల నర్సాగౌడ్ అనే 72 సంవత్సరాలు కలిగిన పేషెంట్ కి మోకాలు కీలు మార్పిడి ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అతను గత సంవత్సర కాలంగా తీవ్రమైన మోకాలు నొప్పితో బాధపడుతున్నాడు. ఈ సందర్భంగా ప్రొ. డా.బంగారి స్వామి మాట్లాడుతూ సామాన్యులకు కూడా మారుమూల ప్రాంతాల్లో సైతం అసామాన్య వైద్యం అందించే లక్ష్యంతో ఉన్నామని, కీలు మార్పిడి శస్త్ర చికిత్స అనేది కేవలం పట్టణాల్లోనే అందుబాటులో ఉంది అన్న సంస్కృతికి భిన్నంగా మారుమూల గ్రామాల్లో అతి ప్రధాన సమస్యగా ఉన్న ఈ కీలు మార్పిడి ఆపరేషన్ అనేది అతి తక్కువ ఖర్చులో కోరుట్ల రెనె హాస్పిటల్ లో అందరికీ అందుబాటు లోకి తేవాలనే ఒక మంచి లక్ష్యంతో ఇలాంటి ఆపరేషన్లు చేస్తున్నామని అన్నారు, భవిష్యత్ లో ఇంకా వెన్నెముక ఆపరేషన్లు కూడా కోరుట్ల లో నిర్వహిస్తామని అన్నారు. ఈ అపరేషన్లో అనస్థీషియా వైద్యులు డా.కటకం జగదీశ్వర్, క్రిటికల్ కేర్ ఫిజీషియన్ డా.షేక్ సమీర్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల రెనె హాస్పిటల్ లో మొట్ట మొదటి సారిగా మోకాలు కీలు మార్పిడి విజయవంతంగా నిర్వహించినందుకు ఇండియన్ మెడికల్ కౌన్సిల్ స్టేట్ కౌన్సిల్ మెంబర్, సీనియర్ సర్జన్ డా.అనూప్ రావు, కోరుట్ల ఐ ఎం ఏ అధ్యక్షులు డా.రేగొండ రాజేష్, కార్యదర్శి డా.గంద్ర కేశవ అన్వేష్, కోశాధికారి డా.కటకం జగదీశ్ లు హర్షం వ్యక్తం చేశారు.

# జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీకి యత్నం

**-ఇంటి దొంగల పనేనా**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 4 :** జగిత్యాల పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మధ్య రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి చోరీకి యత్నించారు. ఉదయం కార్యాలయం తెరిచేందుకు వచ్చిన సిబ్బంది గమనించి సబ్ రిజిస్ట్రార్ సమాచారం ఇవ్వడంతో వారు టౌన్ పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు పట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎలాంటి నగదు ఉండకపోగా, విలువైన పత్రాలు ఉండడంతో పత్రాలు దొంగలించేందుకు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డట్లు అనుమానిస్తున్నారు.

**ఇంటి దొంగల పనేనా?**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విలువైన పత్రాలు ఉండడంతో ఇంటి దొంగల పనేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.అంతేకాకుండా జిల్లా ప్రధాన కార్యాలయాల క్వార్టర్స్ ఉండి నిరంతరం హడావిడి ఉండే ఈ ప్రాంతంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీకి యత్నించడం స్థానికంగా అందరినీ విస్మయపరుస్తుంది.

# భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న గ్రీన్ వుడ్ స్కూల్

**-రాయికల్ తహసిల్దార్ ఖయ్యూం**

**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 4 :**

దశాబ్ద కాలంగా విద్యార్థుల ఉన్నతికి వారి భవిష్యత్తును తీర్చిదిద్దిన గ్రీన్ వుడ్ స్కూల్ నేటికి ఒక వేదికగా సమున్నత స్థానం ఏర్పార్చుకుందని తహసిల్దార్ ఖయ్యూం అన్నారు.మంగళ వారం రాయికల్ పట్టణ కేంద్రంలోని గ్రీన్ వుడ్ హై స్కూల్ దశాబ్ది ఉత్సవ్ వేడుక లక్ష్మి గార్డెన్ లో అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ 10 సంవత్సరాల నిర్విరామ విద్యా బోధనలో ఓ గొప్ప మైలురాయిని సాధించిందన్నారు. పాఠశాల తప్ప మరే ఇతర రంగాలకు వెళ్లకుండా కార్పొరేట్ విద్యను విద్యార్థులకు అందిస్తున్నారన్నారు. సాంకేతిక విద్యను అవలంబిస్తూ విద్యా బోధనలో తనదైన దశాబ్దా విద్యా కాల మైలురాయిని అధిగమించారని పేర్కొన్నారు.భవిష్యత్తులో రాయికల్ పట్టణ,మండల ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలని పలువురు ప్రశంసించారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, చదువుపై మక్కువను ఏర్పర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను, తల్లిదండ్రులను ఆకట్టు



కున్నాయి. పాఠశాల ఉన్నతికి గత కొన్ని సంవత్సరాలుగా విద్యా బోధన చేస్తున్న అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యాన్ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, వైద్యులు డాక్టర్ శశికాంత్ రెడ్డి,డాక్టర్ ప్రవీణ్ చంద్ర,మండల పంచాయతీ అధికారి సుష్మ, గ్రీన్ వుడ్ హై స్కూల్ కరస్పాండెంట్ మహేష్ రెడ్డి యజ్ఞశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అనిత, ఉపాధ్యాయులు రాజేష్,దిలీప్, పోషకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 4 :** రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు స్కానింగ్ సెంటర్లను ప్రోగ్రాం ఆఫీసర్, మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి స్పెషల్ డ్రైవ్ లో బాగంగా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెంటర్లలోని రికార్డులను,స్కానింగ్ యంత్రాన్ని పరిశీలించారు. ఫారం ఎఫ్ నివేదికలు ఆన్లైన్లో సబ్మిట్ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల 5 లోపు మోతేవాడలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫారమ్ ఎఫ్ లు సబ్మిట్ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డేకాయ్ ఆపరేషన్ కమిటీ సభ్యులు గైనకాలజిస్ట్ డాక్టర్ సాయి సుధా, సఖి కోఆర్డినేటర్ లావణ్య, అశ్విని, హెల్త్ ఎడ్యుకేటర్లు భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, ఆరోగ్య పర్యవేక్షకులు శ్యామ్ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి,మార్చి 4 :** ఈరోజు టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసం లో సీఎం సహాయనిధి చెక్కును లబ్ధిదారుడికి అందజేసిన కాంగ్రెస్ నాయకులు...మల్లాపూర్ మండల కాంగ్రెస్ సీనియర్ మైనార్టీ నాయకులు యండి జఫర్,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,మామిడి రాజశేఖర్ రెడ్డి,బైండ్ల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## గోదుర్ - వేంపెట్ మధ్య బీటీ రోడ్డు మంజూరు చెయ్యాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం (మార్చి 04) :** జగిత్యాల ఇబ్రహింపట్నం మండల లోని గోదుర్-వేంపెట్ గ్రామల కు లింక్ రోడ్డు కు బీటీ రోడ్డు మంజూరు చేయ్యలని మంగళవారం కోరుట్ల నియెజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు ను కలిసి నర్సింగరావు ఆదేశాలమేరకు హైదరాబాద్ లోని పంచాయితిరాజ్ చీఫ్ ఇంజినీర్ కనకారావు కలిసి వేంపేట్ - గోధూర్ బిటి రోడ్ మంజూరి కొరకు కలిసి వినతిపత్రం అందచేశారు. ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సోమ ప్రభాకర్ ,మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్ల శేఖర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు కోమ్ముల రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,మార్చి 04 :** మండలం బండలింగాపూర్ ఈ పాస్ ద్వార మాత్రమే రైతులకు అమ్మకాలు జరపాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం ను మంగళవారం నాడు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మెట్ పెల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంను తనిఖీ చేసిపలు రిజిస్టర్లను పరిశీలించారు.ఒక రైతుకు ఎన్ని యూరియా బస్తాలు ఇస్తున్నారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రవేట్ ఫర్టిలైజర్స్ ద్వారా ఎలా అమ్మకాలు జరుపుతున్నారు అని వివరాలు తెలుసుకున్నారు.యూరియా బస్తాలు ఎమ్మార్పీ ధరలకు మాత్రమే అమ్మకాలు జరపాలని అధికారులు తెలిపారు. సూచించారు. పట్ట పాస్ బుక్ ద్వారా ఎకరాల చొప్పున యూరియా అమ్మకాలు చేపట్టాలని అన్నారు.కలెక్టర్ వెంట, డీఎస్ఓ, డీపీఓ మధన్ మోహన్,ఎంపీడీవో సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఉపవాసాలు ఎందుకు పాటించాలి?

**-ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 4 :** కొత్తగూడెం లోని సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరంలో ఏర్పాటు చేసిన ప్రోగ్రాం లో జమాత్ ఇ ఇస్లామీ హింద్ టెమ్రీస్ కౌన్సిలర్ – జెఐహెచ్–వైస్ ప్రెసిడెంట్ –ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ మాట్లాడుతు – పవిత్రరమజాన్ రాకడతో శుభాల పర్వం మొదలయింది. ముస్లిములు ఎంతో ఉత్సాహంతో ఉపవాస దీక్షలు ప్రారంభిం చారు. భక్తిశ్రద్ధలతో పవిత్రఖురాన్ పారాయణం చేస్తున్నారు. మసీదులన్నీ భక్తులతో నిండిపోతున్నాయి. చిన్నపిల్లలు సైతం రోజా పాటించడానికి ఉబలాటపడుతున్నారు. దీనిక్కారణం ఏమిటి? అసలుఉపవాసం ఎందుకుండాలి? దానివల్లకలిగే ప్రయోజనం ఏమిటి? దీనికిస్వయంగా దైవమే, ఉపవాసం వల్ల మీలో భయభక్తులు జనించే అవకాశం ఉంది అంటున్నాడు. భయ భక్తులంటే ఏమిటి? మానవుడి మనస్సు దుష్కర్మల పట్ల ఏవగిం పును, అసహ్యతను ప్రకటిస్తూ, సత్కర్మల పట్ల అధికంగా మొగ్గుచూపే ఒకానొక స్థితి. ఈస్థితిని మానవ ఆంతర్యంలో జనింపజేయడమే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం. అందుకని ఉపవాసం పాటించేవారు బాహ్య పరిశుభ్రతతోపాటు, అంతఃశ్శుద్ధిని కూడాపాటించాలి. నోటిని నియంత్రణలో ఉంచుకోవాలి. అయినదానికీ కానిదానికీ కలగజేసుకొని వాగుడుకాయలా వదరకూడదు. మాట్లాడేఅవసరం లేకపోతే మౌనంపాటించాలి. ఇతరులెవరైనా అకారణంగా రెచ్చగొట్టినా, కయ్యానికి కాలుదువ్వినా తాము ఉపవాసదీక్ష పాటిస్తున్నామన్న విషయాన్ని మరిచిపోకూడదు. ఈ స్పృహ ఉన్నప్పుడే అన్నిరకాల చెడులనుండి సురక్షితంగా ఉండే అవకాశం ఉంటుంది.ఉపవాస దీక్ష పాటిస్తున్నప్పటికీ అసత్యం పలకడం,అసత్యాన్ని ఆచరించడం మానుకోనివారు నిజానికి వ్రతం పాటిస్తున్నట్లుకాదు.కేవలం పస్తులుండడంతో సమానం. ఉపవాస దీక్షల పేరుతో ఇలా ఆకలిదప్పులతో పడిఉండడం పట్ల దైవానికి ఏమాత్రం ఆసక్తిలేదు. ముహమ్మద్ ప్రవక్త(స) ఇలాచెప్పారు: 'ఉపవాసదీక్ష పాటించే చాలామందికి, తమ ఉపవాసాలద్వారా ఆకలిదప్పుల బాధతప్ప, మరెలాంటి ప్రయోజన మూచేకూరదు'.ఒకసారి ఉపవాసదీక్ష పాటిస్తున్న ఇద్దరువ్యక్తులు మసీదులో జొహర్, అసర్ నమాజులు చేశారు. నమాజు ముగిసిన తరువాత ముహమ్మద్ ప్రవక్త(స) వారినుద్దేశించి,' మీరిద్దరూ మళ్ళీ వజూచేసి నమాజు చేయండి. అలాగే ఈ ఉపవాసాన్ని పూర్తిచేసి, తరువాత దీని 'ఖజా' (దీనికి బదులు మరొకఉపవాసం) కూడా పాటించండి'. అని ఆదేశించారు. దానికి వారు, 'దైవప్రవక్తా! మేము నమాజులూ ఆచరించాం, రోజా కుడా పాటించాం కదా?మళ్ళీఎందుకు?' అనిప్రశ్నించారు. అప్పుడు ప్రవక్త మహనీయులు, 'మీరు ఫలానా వ్యక్తిని అతని పరోక్షంలో నిందించారుకదా,అందుకని'. అని సమాధానం చెప్పారు.అంటే, ఉపవాసలక్ష్యం మనిషిని ఆకలిదప్పులతో మాడ్చి ఉంచడం ఎంత మాత్రం కాదు. దైవాదేశ పాలనలో మరింత రాటుదేలే విధంగా తీర్చిదిద్దడం. దైవవిధేయతా పరిధిని ఏమాత్రం అతిక్రమిం చకుండా, అన్నిరకాల చెడులనుండి సురక్షితంగా ఉంచడం. సైనికులకు నిర్బంధశిక్షణ ఇచ్చినట్లు, ఏడాదికొకసారి నెలరోజుల పాటు నైతికవిలువలు, దైవాదేశపాలన అభ్యాసం చేయించడం. నెల్లాళ్ళశిక్షణ అనంతరం మిగతా పదకొండు నెలల కాలం దీని సత్ప్రభావం జీవితాల్లో ప్రసరించే విధంగా ఏర్పాట్లుచేయడం. పవిత్రరమజాన్ లో ఏవిధంగా అన్నిరకాల చెడులకు, అవలక్షణాలకు దూరంగా సత్కార్యాల్లో, దానధర్మాల్లో, దైవధ్యానంలో, సమాజ సంక్షేమ కార్యకలాపాల్లో పాల్గొంటారో, అలాగే మిగతా కాలమంతా సమాజంలో శాంతి, న్యాయం, ధర్మం పరిఢవిల్లుతూ జీవితం సాఫీగా గడిచిపోవాలని, పరలోక సాఫల్యం సిద్ధించాలన్నది అసలుధ్యేయం. ఈరమజాన్' లో అటువంటి తర్ఫీదు పొందేభాగ్యం ప్రతి ఒక్కరికీ దక్కాలని మనసారా కోరుకుందాం అని వారు తెలియజేశారు.

# భావి శాస్త్రజ్ఞులుగా ఎదగాలి...

**-సైన్స్‌పై ప్రతి విద్యార్థి అవగాహన పెంచకోవాలి**
**-మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 04 :**
విద్యార్థులు మేధస్సుకు పదను పెట్టి అద్భుతమైన ప్రదర్శనలు చేశారని భవిష్యత్‌లో భావి శాస్త్రజ్ఞులుగా చిన్నారులు ఎదుగాలని మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అన్నారు. కరీంనగర్ మంకమ్మతోట లోని సాయి మానేరు పాఠశాలలో మంగళవారం సైన్స్ ఫేర్ ను నిర్వహించారు.ముందుగా అనంతరెడ్డి సీవీ రామన్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీవీ రామన్ చేసి రామన్ ఎఫెక్ట్ ను విద్యార్థులకు వివరించారు. సైన్స్ నిత్య జీవితంలో ఒక భాగమన్నారు. సైన్స్ లేనిదే ఏదీ లేదని ప్రతి ఒక్కటి సైన్స్‌తో ముడిపడి ఉందన్నారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే సైన్స్ పై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. అబ్దుల్ కలాం లాంటి మిస్సైల్ మ్యాన్‌లను ఆదర్శంగా తీసుకొని సైన్స్ లో రాణించాలన్నారు. పాఠశాలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు 200కు పైగా ప్రదర్శనలు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నాటిక, సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

**-నిజమైన పేదలను గుర్తించి సహాయం చేయడం గొప్ప విషయం - కోదాటి రాము లావణ్య**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగిరి) మార్చి 4 :** పేదలను గుర్తించి సహాయం చేయడం హర్షనీయమని కోదాటి రాము లావణ్య అన్నారు.అర్జీ టు ఏరియాలోని ఓసిపి త్రీ లో ఈపి ఆపరేటర్ గా పనిచేస్తున్న కోదాటి రాము లావణ్య వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామం గోకుల్ నగర్ లో నివాసం ఉంటున్న ఒక నిరుపేద మహిళకు ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం కొదాటి రాము లావణ్య మాట్లాడుతూ నెలకు రూ.వంద – ఆపదలో అండ అనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందని, నిజమైన పేదలను గుర్తించి వారికి సహాయం చేయడం చాలా గొప్ప విషయమని మా పెళ్లి రోజు ఒక మంచి జ్ఞాపకంగా మార్చుకోవడానికి కృషి చేసిన సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, సింగరేణి యువ బలగం సభ్యులు బుడిగే క్రాంతి,మేకల మారుతి యాదవ్,మంద సురేష్, గండి శ్రీనివాస్,మర్రి ఓదెలు,బాబు జోసెఫ్,సమ్మయ్య యాదవ్,కొమాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానం ఒకటే

**-అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 4 :** రక్తదానం మహా దానమని ప్రాణదానమని అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ అన్నారు.పెద్దపెల్లి కలెక్టరేట్ ఆవరణలో గల వెంకటేశ్వర స్వామి గుడిలో పూజారిగా పనిచేసే రాఘవాచార్యులు తల్లి అనారోగ్యముతో ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించగా ఆమెకు ఏవి పాజిటివ్ రక్తము అవసరం ఉన్నందున పెద్దపెల్లి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు తూము రవీందర్ కి సమాచారం ఇవ్వడంతో పెద్దపెల్లి జిల్లా, మంచిర్యాల జిల్లా మరియు కరీంనగర్ జిల్లాలో ఏ బి పాజిటివ్ రక్తము సేకరించుటకు ప్రయత్నించి చివరకు తూము రవీందర్ ఐ ఆర్ సి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరీంనగర్ జిల్లా ఐ ఆర్ సి ఎస్ బాధ్యులతో మాట్లాడి ఏ బి పాజిటివ్ రక్తమును సేకరించి రాఘవాచార్యులు తల్లి శ్రీమతి లక్ష్మీనరసమ్మ కి రక్తము ఎక్కించి ఆమె ఆరోగ్యము తొందరగా కుదుటపడి కోలుకోనుటకు పెద్దపెల్లి డాక్టర్ టి.కిరణ్ కుమార్, ఎండి .ఫిజీషియన్ కి అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా తూము రవీందర్, ఐ ఆర్ సి ఎస్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అనియు, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయుటకు ముందుకు రావాలనియు, చాలామంది రోగులు రక్తం సరైన సమయంలో అందక ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్క ఆరోగ్యవంతుడు ప్రతి రక్తపు చుక్కకు ఉన్న విలువను గుర్తించి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో రాఘవాచార్యులు, సీనియర్ సహాయకులు సమ్మయ్య మరియు డాక్టర్ టీ .కిరణ్ కుమార్, ఎండి ఫిజీషియన్ మరియు సాయి వంశీ హాస్పిటల్(పెద్దపల్లి) సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు వేధింపులకు గురైతే పోలీస్ స్టేషన్ ఫోన్ చేయండి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 4 :** మహిళలు వేధింపులకు గురైతే నేరుగా పోలీసు స్టేషన్ కు ఫోన్ చేయాలి అని షీ టీం ఇన్చార్జి ఎస్ఐ లావణ్య అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు, ధర్మారం లోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. అమ్మాయి లకు ఎలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు స్నేహలత, మౌనిక, సురేష్ మరియు హెడ్ మాస్టర్ మాలతిలత మరియు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇమామ్, మౌజాన్‌లకు 4 నెలల జీతాలను వెంటనే ఇవ్వండి

**-మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి,హుజురాబాద్, మార్చి, 04 :** రాష్ట్ర ప్రభుత్వం మసీదులలో పనిచేస్తున్నారు ఇమామ్ మా జాన్ లకు ప్రతినెల 5 వేల రూపాయల చొప్పున ఇస్తున్న వారి యొక్క జీవితాలను దాదాపు నాలుగు నెలలు నుండి ఇప్పటివరకు ఇవ్వలేదు కావున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ముఖ్యమంత్రి సలహాదారుడు మొహమ్మద్ షబ్బీర్ అలీ మైనార్టీ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఇక్బాల్ waqt board చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ లకు హుజురాబాద్ డివిజన్ మస్జిద్ ఈద్గా కబ్రాస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ రంజాన్ ఉపవాసం నెలలో ముస్లింలకు రంజాన్ దావత్ ఇఫ్తార్ విందు మార్చ్ నెల 20 తేదీ లోపే ఏర్పాట్లు చేయండి అలాగే ముస్లింలకు ప్రతి సంవత్సరం రంజాన్ గిఫ్ట్ బట్టలు చీరలు పంపిణీ కార్యక్రమం కూడా ఈనెల 20 తేదీలోపే చేయండి ఎందుకంటే 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు ముస్లింలు జగనేకి రాత్ ఉంటుంది కనుక ఆ పది రోజులు ముస్లింలు ఖురాన్ చదువుకుంటూ మసీదులలోనే గడుపుతారు కనుక ఆ పది రోజులు ముస్లిం సోదరులకు చాలా ఇంపార్టెంట్ ఉంటుంది కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ నెలలో ప్రతి సంవత్సరం ఇస్తున్న దావత్ ఇఫ్తార్ విందు మరియు బట్టల మరియు చీరలు పంపిణీ కార్యక్రమం కూడా మార్చుకునేలా 20 తేదీలోపే చేయండి అలాగే నాలుగు నెలల నుండి ఇమామ్ మరియు మౌజన్ లకు రావలసిన నాలుగు నెలల జీతాలను కూడా వెంటనే మంజూరు చేయండి అలాంటప్పుడు ఇమామ్ మరియు మౌజన్ కుటుంబాలు కూడా రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకుంటారు కనుక వారిని దృష్టిలో పెట్టుకొని మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారి ముఖ్యమంత్రి సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ మైనార్టీ ప్రిన్సిపాల్ సెక్రటరీ waqt board chairman సి ఓ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ తో పాటు చీఫ్ ఎగ్జిట్ ఆఫీసర్ అందరూ చొరవ తీసుకొని ముస్లిం సోదరులకు రంజాన్ ఉపవాసం నెలలో అందవలసిన అన్ని కార్యక్రమాలు చేసి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి కు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు

## గ్రామ దేవతల ప్రతిష్టాపన ఉత్సవాలు



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 04 :** వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో మంగళవారం భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవంలో భాగంగా మంగళవారం యాగశాల ప్రవేశం, శాంతి పాఠం, కుంభ ఆవాహన, ఆరాధన, అహహిత దేవత వాహనం, విగ్రహాలకు పంచామృతాభిషేకం చేసుకున్న సందర్భంగా గ్రామ దేవతల ప్రతిష్ట ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగగా,గ్రామ ప్రజల సమక్షంలో ఆడబిడ్డలు మంగళహారతుల , గ్రామ దేవతలకు అర్చనలు, అభిషేకాలు గ్రామం పేరు గ్రామానికి ఉండాలని, సకల దోషాలు పోయి, సకల శుభాలు కలిగి, గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో, సిరిసంపదలతో, కలిగి ఉండాలని. అనంతరం గ్రామ ప్రజలు మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### కొలంబోలో కూడా మాజీ సిఎం

# కెసిఆర్ కుటుంబం ఏదో అవినీతి దందా చేసింది

**-సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 04 :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా అవి నీతి అక్రమాలకు పాల్పడిందని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పేర్కొన్నారు అంతేకాకుండా కొలంబోలో కూడా ఈ కుటుంబం ఏదో అవినీతి దందా చేసిందని ఆరోపణలు వినిపిస్తున్నాయని, కొలంబోలో తీగ లాగితే తెలంగాణలో డొంక కదులుతున్నట్లవుతుందని మహేందర్ రెడ్డి అన్నారు. సిరిసిల్లలోని సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ అంటే కాళేశ్వరంలో కరప్షన్ రావు అన్నట్లని కాళేశ్వరం కూలేశ్వరం గా మారిందని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల దరిద్రపు పరిపాలన గత ప్రభుత్వం సాగించడం తోనే ఈ ప్రాంతం ఎడారిగా మారిందని, కేటీఆర్ జల్సాలకు అల వాటు పడి ఫోన్ ట్యాబింగ్ చేశాడని ఆయన అన్నారు. కాళేశ్వరం పేరుతో కమిషన్లు తీసుకుని నీరు రాకుండా చేశావని ఈ ప్రాంతానికి ప్రజాప్రతినిధి గా ఉన్న కేటీఆర్ నీవు డ్రామా మాటలు బందు చేయాలని ఆయన అన్నారు. నీవు రాష్ట్రాన్ని దోచుకున్నావు,నీ నాయ కులు సిరిసిల్లాను దోచుకున్నారు. ఇక సిరిసిల్ల ప్రజలు నిన్ను నమ్మే పరిస్థితిలో లేరని,సిరిసిల్లలో జరుగుతున్న అక్రమాలకు నీవే బాధ్యుడు అని ఆయన అన్నారు.సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత ,గడ్డం నర్సయ్య, కల్లూరిచందన, ఆడెపు చంద్రకళ, ఎల్లె లక్ష్మీనారాయణ, జలగం ప్రవీణ్ కుమార్, కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్




**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 4 :** మెట్ పల్లి మండల పరిధిలోనీ వెంపేట్ గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను మంగళవారం టాస్క్ ఫోర్స్ టీమ్ పట్టుకున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆద్వర్యంలో అక్రమ ఇసుక రవాణా కట్టడి కోసం ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీమ్, రెవెన్యూ సిబ్బందితో కలిసి వెంపేట్ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకోగా అక్రమ ఇసుక రవాణా చేస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రైతువేదికలో రైతునేస్తం కార్యక్రమం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మార్చి 4 :** కొడిమ్యాల మండలంలోని పూడురు రైతువేదికలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమాన్ని ఏవో జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు వివిధ పంటల్లో మేలు రకం విత్తనాల ఎంపిక, యాసంగి తీగజాతి, కూరగాయల సాగులో యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతులు పలు సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాజేష్, శ్రీలత, గ్రీష్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ పెద్దపల్లి, మార్చి 04 :** పెద్దపల్లి జిల్లాలో బుధవారం అనగా మార్చి 5వ తేదీ నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 23 సెంటర్లలో పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, నిర్వహించ నున్నట్లు, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు సుమారు 4894, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 5636 మంది,లో మొత్తం 10,530 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు.ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణకు ఒక జిల్లా పరీక్షల కమిటీ, 4 సెట్టింగ్స్ స్క్వాడ్స్, ఒక ఫ్లేయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి, ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## మహిళలకు ఆటల పోటీలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 4 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో లేడీస్ క్లబ్ సభ్యులకు మంగళవారం స్థానిక సి.ఎస్.సి.ఓ.ఏ. క్లబ్ నందు నిర్వహించిన వివిధ ఆటల పోటీలను రామగుండం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని, గత కొద్ది సంవత్సరాలుగా సింగరేణి సంస్థ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు ఈ నెల 8 వ తేదీన స్థానిక కమ్యూనిటీ హాలు నందు నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడు నని తెలియజేశారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి, నిర్వాహకులు సుధాకర్, నాగరాజు, లేడీస్ క్లబ్ సభ్యులు హరిణి, తదితరులు పాల్గొన్నారు.

## గీతా పారిశ్రామిక సంఘం ఎన్నిక



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 4 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ గీతా పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళ వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. అధ్యక్షులుగా గడ్డం సత్యనా రాయణ గౌడ్, ఉపాధ్యక్షులుగా మోత్కూరి శేఖర్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగాబందెలనరేష్, మేరు గు అశోక్, బందెల రాజయ్య, సింగం లక్ష్మీనారాయణ, బందెల పెద్ద నర్సయ్య, రంగు చిన్నయ్య లను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.

# తప్పుడు కథనాలను నమ్మొద్దు

-కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు 56వేల జాబ్స్ ఇచ్చాం
-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 04 :** ఉపాది లేక దుబాయ్ దేశం వెళ్తున్నట్లు ఓ పార్టీ పత్రికలో వచ్చిన వార్త కథనాన్ని ఎవ్వరు నమ్మొద్దని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో బ్రతుకు దెరువు కరువైందని ఉపాదిలేక గల్ఫ్ బాట పడుతున్నట్లు మంగళవారం ఓదినపత్రికలో వచ్చిన కల్పిత వార్త పూర్తిగా అసత్యం అని ఆయన తీవ్రంగా ఖండించారు. దుమాల గ్రామానికి చెందిన మల్యాల బాబు చదవుకున్న వ్యక్తి ఆయన బీఆర్ఎస్ పార్టీ యూత్ సభ్యుడుగా ఉంటూ హైద్రాబాద్ లో శ్రీచైతన్య, నారాయణ కళాశాలల్లో ఉపన్యాసకుడిగా విదులు నిర్వహించిందని ఆయనకు దుబాయ్ నుండి ఆఫర్ రావడంతో మంచి జీతం మీద వెళ్తే తనను రైతుగా చిత్రీకరించి, పంటలు పండక, ఉధ్యోగాలు రాక గల్ఫ్ కు ప్రయాణం అవుతున్నారని బీఆర్ఎస్ పార్టీ పత్రిక ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు 56వేల మందికి ఉధ్యోగాలు కల్పించారని ఎన్నికల కోడ్ అమలులో ఉన్న అతితక్కువ సమయంలోనే ఇన్నివేల ఉధ్యోగాలు ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. అదేవిధంగా రాజన్నపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు గోగూరి చంద్రారెడ్డి ని రైతు వేశంలో తప్పుడు మాటలు మాట్లాడిస్తున్నారని దుయ్యబట్టారు. మల్కపేట నుండి నీటిని విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి చేయడంతో వెంటనే స్పందించి నీటిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారని వివరించారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, డైరెక్టర్లు శ్రీనివాస్, రాజేందర్, నారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, రవీందర్, లీడర్లు చెన్నిబాబు, నందికిషన్, మర్రి శ్రీనివాస్ రెడ్డి,గొగూరి బాపురెడ్డి, నవాజ్, గుర్రపు రాములు, ఇలియాస్ పాల్గొన్నారు.

# విలాసాగర్ హైస్కూల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేసిన విద్యార్థులు



**చురకలు విలేఖరి,బోయినపల్లి కరీంనగర్,మార్చి4 :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ ను మంగళవారం పీఎం శ్రీ కింద ఎంపిక కాబడిన మండలంలోని నర్సింగాపూర్ ఎంపీపీ ఎస్ పాఠశాల ఒకటో తరగతి నుండి 5వ తరగతి విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు ఆ పాఠశాల హెచ్ఎం గుర్రం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు విలాసాగర్ హై స్కూల్ కు ఉదయం ప్రార్థన సమయం కు చేరుకొని ప్రార్థనలో పాల్గొని పాఠశాలలోని లైబ్రరీ ,సైన్స్ ల్యాబ్, త్రాగునీరు, డిజిటల్ తరగతులు, బాలసభ ,క్రీడల తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు .మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులు పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి విద్యార్థుల అనుమానాలను నివృత్తి ఉపాధ్యాయుల ద్వారా చేసుకున్నారు . ఈసందర్భంగా మండల విద్యాధికారి నెలుట్ల శ్రవణ్ కుమార్, విలా సాగర్ ప్రధానో ఉపాధ్యాయులు బొలగం శ్రీనివాస్‌లు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య రంగా అభివృద్ధి కోసం వివిధ పథకాలను ప్రవేశపెడుతూ వాటిని పాఠశాలల్లో అమలు అయ్యేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్న యని,అందులో భాగంగా పిఎం శ్రీ ప్రవేశపెట్టిందని ఈ పథకం కింద రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాల రెండో విడతలో ఎంపికైందని,ఈపథకం ద్వారా విద్యార్థులకు అన్ని రంగాలపై అవగాహన కలగడమే కాకుండా, పాఠశాల అభివృద్ధి నోచుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని సౌకర్య కలిగి ఉండి, పురాతన హై స్కూల్ విలాసాగర్ ఎంచుకొని విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనకు తీసుకెళ్లడం జరిగిందన్నారు .ఈ పథకం ద్వారా విద్యార్థులకు విద్యారంగం పట్ల మంచి అవగాహన కలుగుతుందని,ఈ పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ శ్రవణ్ కుమార్, హెచ్ఎం బొలగం శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు ఎం రాజిరెడ్డి, శోభారాణి, జోష్నారాణి ,సురేందర్ రెడ్డి,పిడి ప్రభాకర్‌తో పాటు నర్సింగాపూర్ పి ఎం శ్రీ పాఠశాల ఉపాధ్యాయులు వోడ్నాల జగన్ , సి ఆర్ పి తిరుపతి,తాత్కాలిక ఉపాధ్యాయులు దొంతర వేణి కళ్యాణి ,జనగాం పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కొడుకులకు,కోడళ్లకు కౌన్సిలింగ్



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 4 :** కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు, వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రుల ను పోషిస్తూ, బాగోగులు చేసుకోవడా నికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఆ కొడుకులు, కూతుర్లను,కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై అవగాహన కల్పించారు.,తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో, బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేశారు.జిల్లా కేంద్రానికి చెందిన లగిశెట్టి లస్మయ్య, కాంతమ్మ అనే వృద్ధ తల్లిదండ్రులను వారి ముగ్గురు కుమారులు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని ,ఆదిలా బాద్ జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాల పట్టణంలో నివసిస్తున్న వృద్ధ తల్లి దండ్రులు శనగుర్తి నారాయణ, పరమేశ్వరమ్మ లను జగిత్యాల లోనే వివిధ వ్యాపారాలు చేసుకుంటున్న ఇద్దరు కుమారులు,కోడళ్లు నిరాదరిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని , జిల్లా కేంద్రానికే చెందిన సాతంశెట్టి కనకయ్య,వరమ్మల ను వారి కుమారుడు నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నప్పటికీ పోషిం చడం లేదనే కారణంగా,గొల్లపల్లి, పెగడపల్లి,ధర్మపురి ,మల్యాల,కోడిమ్యాల మండలాలకు చెందిన వృద్ధ తల్లిదం డ్రులు సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో గౌరిశెట్టి విశ్వనాథం,వెల్ముల ప్రకాశ్ రావు, దిండిగాల విఠల్, బైరి రాధ, విజయలక్ష్మి తదితరులు ఆ కనికరం లేని కొడుకులు,కోడళ్లకు ,కూతుర్లకు మంగళవారం కౌన్సెలింగ్ ఇవ్వడం తో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని, లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని నోటరీ అఫిడవిట్ పై ఒప్పంద పత్రం రాసిచ్చారు.

## ఘనంగా వీడ్కోలు పార్టీ వేడుకలు




**చురకలు విలేకరి, మల్లాపూర్, మార్చి 4 :** మల్లాపూర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం విడ్కోలు పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భూమేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసిలపై వివక్షతా సరికాదు...

-మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ బషీర్



**చురకలు విలేకరి ఎండపల్లి మార్చి04 :** బీసీ బిడ్డననే కొందరు కావాలని తనను అణచి వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండపల్లి తాజా మాజీ ఎంపీటీసీ మహ్మద్ బషీర్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలోని తన నివాసంలో మద్దతుదారులతో కలిసి పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ.. ఇటీవల కరీంనగర్ లోని ఓ భూమి విషయమై అగ్రవర్ణాల అండదండలతో పోలీసులచే ఏకపాక్షంగా తనపై అక్రమంగా కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించాలని ఇది అన్యాయమని, ఏదైతే తనపై ఆరోపణలు చేస్తున్న భూమికి సంబందించిన సరైనా పట్టా సంబందిత ఆధారాలు ఉన్నాయని ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి తనకు జరిగిన అన్యాయంను వివరిస్తానన్నారు. ఈ సమస్య నుండి తేరుకొనే క్రమంలో... రాజారాంపల్లి గ్రామంలో మరో భూమి విషయంలో కొందరు రెడ్డిలంటూ ఏలేటి చంద్రారెడ్డితో పాటు పలువురి పేర్లను ప్రస్తావిస్తూ భూమి వివాదం కోర్టు పరిధిలో ఉండగా వారు చదునుచేసి ఆక్రమించుకనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనికి సంబంధించి కూడా భూమి పట్టా పాసుపుస్తకాలు ఉన్నాయన్నారు. ఈ చర్యలను కుట్రపూరితం అభివర్ణిస్తూ ఒక్క బీసీ బిడ్డనైన తనను కావాలనే ఆగ్రవర్ణాల రెడ్డిలు అణచివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మంతెన నర్సయ్య మంతెన లక్ష్మణ్ దొనకొండ శంకర్ దేవి రవీందర్ పాములపర్తి దయసాగర్ సత్తయ్య రాజేశం,నరేష్,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న మంత్రి దుద్దిల్ల



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 4 :** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్నారు. తనదైన శైలిలో సహాయం చేస్తున్నారు. మంగళవారం మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన బండి విజయ్ ప్రసాద్ అనారోగ్యానికి సంబంధించి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సహాయం నిమిత్తం తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబును సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి బాధితునికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 1 లక్ష రూపాయల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. మంత్రి ఆసుపత్రి సహాయకులు ఆ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. వెంటనే స్పందించి ఆదుకున్నందుకు మంత్రి శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు పైన ప్రశంసల వర్షం కురిపించారు.

# పెద్దపల్లి జిల్లాలో 23 ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి )మార్చి 4 :** పెద్దపల్లి జిల్లాలో 23 ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ ఏర్పాటు చేసినట్లు నోడల్ అధికారి కల్పన తెలిపారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మారం, ప్రభుత్వ జూనియర్ కళాశాల గోదావరి ఖని, ప్రభుత్వ గర్ల్స్ జూనియర్ కళాశాల గోదావరిఖని, ప్రభుత్వ జూనియర్ కళాశాల రామగుండం, ప్రభుత్వ జూనియర్ కళాశాల సుల్తానాబాద్, ప్రభుత్వ జూనియర్ కళాశాల కాల్వ శ్రీరాంపూర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఓదెల, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పెద్దపల్లి, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పెద్దపల్లి,




ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర మంథని, ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల మంథని, ప్రభుత్వ జూనియర్ కళాశాల కమాన్ పూర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ముత్తారం, తెలంగాణ ప్రభుత్వ రెసిడెన్షియల్ కళాశాల గర్రెపల్లి, పి ఎమ్ ఆర్ జెసి గోదావరిఖని, సచిదేవ్ కళాశాల ఎన్టిపిసి, కాకతీయ జూనియర్ కళాశాల గోదావరిఖని, కాకతీయ కళాశాల గోదారి ఖని, కృష్ణవేణి వికాస్ కళాశాల గోదావరిఖని, గాయత్రీ జూనియర్ కళాశాల పెద్దపల్లి, శ్రీ చైతన్య కళాశాల పెద్దపల్లి, సాధన జూనియర్ కళాశాల ధర్మారం లలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో మొదటి రోజు 5340, రెండవ రోజు 4900, మూడవరోజు 5043, నాల్గవ రోజు 4802, 5వ రోజు 5844, ఆరవ రోజు 5106, ఏడవ రోజు 4570, ఎనిమిదవ రోజు 3895, 9వ రోజు 5499, పదవరోజు 4928, 11వ రోజు 5718, 12వ రోజు 5141, 13వ రోజు 1401, 14వ రోజు 1214, మంది విద్యార్థులు ఆయ రోజుల్లో పరీక్షలకు హాజరుకానున్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, వాటర్ బాటిళ్లు పంపిణీ

## -వ్యక్తిత్వ వికాస శిక్షణ

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 4 :**

పాలకుర్తి మండలం కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి తాటిపాముల రమేష్.. తన పుట్టినరోజు సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నోట్ బుక్స్, పెన్నులు, వాటర్ బాటిళ్లు అందజేసారు. చాక్లెట్లు పంపిణీ చేశారు. అలాగే రానున్న వార్షిక పరీక్షల దృష్ట్యా పరీక్షల భయం, ఒత్తిడిని అధిగమించడం, మెమరీ టెక్నిక్స్, టైమ్ మేనేజ్ మెంట్, పాజిటివ్ థింకింగ్ పై వ్యక్తిత్వవికాస నిపుణులు దేవి లక్ష్మీ నర్సయ్య, మేజిక్ రాజా, జావిద్ పాషా, టీపీసీసీ లీగల్ సెల్



కన్వీనర్, అడ్వకేట్ గడమల్ల వరలక్ష్మి విద్యార్థులకు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా తాటిపాముల రమేష్ మాట్లాడుతూ తన పుట్టినరోజును తాను చదివిన పాఠశాల విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ముంజ రాజు గౌడ్, తాటిపాముల కిషన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమలాకర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ రవినందన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొమురయ్య విజయం పట్ల భాజపా సంబరాలు

**రామ కిష్టయ్య సంగన భట్ల**

ఉపాధ్యాయ ప్రాతినిధ్య శాసన మండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత ద్వారా విజయం సాధించిన విద్యా సంస్థల అధినేత మల్కా కొమురయ్య విజయం పట్ల ధర్మపురి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ గారి ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి సీటు పంపిణీ సంబరాలు చేసుకున్నారు . ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పనిచేసే విధంగా కార్యకర్తల సిద్ధమయ్యారని టీచర్ల సమస్యలు పరిష్కారానికి కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్ కృషి ఫలితమే ఈ టీచర్స్ ఎన్నికల విజయమని , బండి సంజయ్ 317 జీవో ఉపాధ్యాయుల కోసం ఎన్నో పోరాటాలు చేసి, జైలుకెళ్ళిన సందర్భాలు ఉన్నాయని , బండి సంజయ్ పోరాట ఫలితమే ఈ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొమురయ్య సాధించిన ఘన విజయమని, టీచర్లు అందరూ



ఆలోచించి టీచర్ల సమస్యలను పోరాడేది కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఆలోచించి బిజెపి అభ్యర్థి కొమరయ్యను గెలిపించారన్నారు. రాబోయే పట్ట భద్రుల ఎమ్మెల్సీ కూడా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అంజి రెడ్డి గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్, మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, బెజ్జరపు లవన్ కుమార్, మండలోజి సూరజ్, తిరుమందాస్ సత్యనారాయణ, అప్పం శ్రీనివాస్, స్తంభం కాడి శ్యామ్, ఆనందాస్ నవీన్, బాకీ అనిల్, బండారి గణేష్ ,కాశెట్టి శివ సాయి, కాశెట్టి హరీష్ ,సుంకు మధుసూదన్, సంఘీ రాజేష్, బొమ్మకంటి రాకేష్ , ఉయ్యాల వెంకటేష్, ఉయ్యాల శివకృష్ణ, కోల గంగాధర్, వేముల రమేష్, పులి శెట్టి మహేష్, పులి రాజేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మాపూర్‌లో బీజేపీ సంబరాలు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 04 :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా మల్క కొమురయ్య గెలుపొందిన సందర్భంగా మంగళవారం తిమ్మాపూర్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. తిమ్మాపూర్ కేంద్రం నుండి సుమారు 100 బైక్ లతో ర్యాలీ బయలుదేరిన బీజేపీ కార్యకర్తలు అల్గునూర్ లో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. మండలం అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది బీజేపీ యే అని గుర్తించిన ఉపాధ్యాయులు తపస్ బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య ను మొదటి ప్రాదాన్యత ఓటుతో గెలిపించి ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు తెలిసేలా చేశారని అన్నారు. 317 జివో రద్దు కోసం బీజేపీ అధ్యక్షునిగా ఉన్న సమయంలో బండి సంజయ్ చేసిన నిరసన దీక్ష తో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని పేర్కొన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే చేస్తుందని త్వరలో మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,బిజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, ఓబీసి మోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్, కిసాన్ మోర్చా నాయకులు బుర్ర శ్రీనివాస్,మధుకర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కబరస్తాన్ కాంపౌండ్ వాల్

# పనులు నిలిపివేయాలి



## -ఆర్జి 3 జిఎంకు వినతి పత్రం అందజేత

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగిరి) మార్చి 4 :** కబారస్తా న్ లో ఏర్పాటు చేస్తున్న కాంపౌండ్ వాల్ నిలిపివేయాలని ముస్లిం నాయకులు ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకరరావుకు మెమోరం సమర్పించారు.ఐదు సంవత్సరాల క్రితం గతంలో ఉన్న జిఎం సంస్థకు సంబంధించిన స్థానాన్ని. కబరస్థాన్ కు కెటాయించాటం జరిగిందని ,సంబంధించిన భూమిని కేటాయించడం జరిగిందని, అయితే ప్రస్తుతం ఆ స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు జరుగు తుందని., దానిని నిలిపివేయాలని తమకు కేటాయించిన స్థలాన్ని ముస్లిం సోదరులకే కేటాయించాలని, కోరారు. అదేవిధంగా రంజాన్ మాసంలో సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు గంటపాటు నమాజు చేయటానికి వెసులుబాటు కల్పించాలని, కబరస్థాన్ నీటి సౌకర్యం , సోలార్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, వారు జియం సుధాకరరావును కోరడం జరిగింది. మండలం సెంటినరీ కాలనీలో గతంలో సంస్థ కేటాయించిన కభరస్థాన్ స్థలాన్ని ముస్లింమూలకే కేటాయించాలని, ఈ కబురస్థాన్లో మండలం లద్నాపూర్, రాజాపూర్, కల్వచర్ల, నాగ పల్లి, పన్నూరు, వాకిలి పల్లె, రాంనగర్ గ్రామాలకు సంబంధించిన పూర్వీకుల సమాధులు ఉన్నాయని, స్థలం సరిపోవడం లేదని వారు పేర్కొన్నారు.ఆర్జీ 3 జిఎం సుధాకర్ రావు పై విషయం పై సానుకూలంగా స్పందించిన ముస్లిం నాయకులు ఎండి మంజార్,ఆలిమ్, ముజాయిద్, రహీముద్దీన్, మురాద్, ముజ్జు, సలీమ్,అబ్రరర్ లు తెలిపారు.